'అన్నదాతకు అండగా వైసిపి' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

అన్నదాతకు అండగా వైసిపి పోస్టర్‌ను మాజీ ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు బుధవారం దుద్దుకూరులోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13న వైసిపి చేపట్టిన ఆందోళనలో రైతులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో జరిగే ఆందోళనలో అంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేతలు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, తెల్లం చిన్నారావు, నిమ్మలగూడెం సర్పంచి బన్నే బుచ్చిరాజు, జెడ్‌పిటిసి సభ్యులు మొడియం రామతులసి, ఎంపిటిసి తెల్లం రమణ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరించిన నేతలు

సాగునీటి ఎన్నికలు షురూ

ఎన్నో ఆటంకాల నడుమ వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ఎన్నికల సమరానికి ప్రభుత్వం ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రెండు పర్యాయాలు ఎన్నికల నోటిఫికేషన్ వాయిదా పడటంతో రైతుల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే ప్రభుత్వం తాజాగా ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14న వాటర్ యూజర్స్ అసోసియేషన్లకు, 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 20వ తేదీ దాటిన తర్వాత ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లలో ఇరిగేషన్ నిమగ్నమయ్యారు. వివిధ శాఖల సమన్వయానికి జిల్లా అధికారులు ఇప్పటికే సమీక్షలు నిర్వహించి ఎన్నికలకు సన్నద్ధం చేశారు. ఏలూరు జిల్లాలో 2,31,311 మంది, పశ్చిమగోదావరి జిల్లాలో 3.29 లక్షల మంది రైతులు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.

నోటిఫికేషన్ విడుదల
14న వాటర్ యూజర్స్ అసోసియేషన్, 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు
20వ తేదీ తర్వాత ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు
ఏలూరు జిల్లాలో 2,31,311 మంది, పశ్చిమలో 3.29 లక్షల మంది ఓటర్లు
ఎన్నికల ఏర్పాట్లలో ఇరిగేషన్ అధికారులు నిమగ్నం

ప్రజాశక్తి - భీమవరం

సాగునీటి సంఘాల ఎన్నికలు 2016లో జరిగాయి. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఎన్నికలు పూర్తిగా అటకెక్కాయి. సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కాలువల ఆధునికీకరణ పనులు పూర్తిగా పడకేశాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించడంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. అయితే రెండుసార్లు వాయిదా వేయడంతో ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వ తీరుపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. అక్టోబర్ 16న సాగునీటి ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించి 40 రోజుల్లో పూర్తి చేస్తామని స్వయంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ప్రకటించారు. అయితే అమలు కాలేదు. మళ్లీ సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన తొలి నోటిఫికేషన్ విడుదల చేసి నవంబర్ 21న ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేశారు. అయితే చివరి నిముషంలో వాయిదా వేశారు. చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో సాగునీటి సంఘాల ఎన్నికలు మళ్లీ తెరపైకొచ్చాయి. ఇక ఎటువంటి ఆటంకాలూ లేకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేలా ఇరిగేషన్ అధికారులు ముందుకు సాగుతున్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్‌ను, నోటిఫికేషన్‌ను బుధవారం విడుదల చేసింది. ఈ నెల 14న ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జనరల్‌బాడీ సమావేశాలు ఎక్కడ నిర్వహించేది ప్రకటిస్తారు. ఈ నెల 11వ తేదీన టాంటాం ద్వారా గ్రామాల్లో తెలియపర్చగా 14న వాటర్ యూజర్స్ అసోసియేషన్ల ఎన్నికల నిర్వహణ సాగుతోంది. ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఎన్నిక సైతం అదే రోజు జరుగుతుంది. 17 డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు జరగనున్నాయి.

ఎన్నికల ప్రక్రియ జరిగేది ఇలా.. ★★★

సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ఎటువంటి ఇబ్బందీ లేకుండా ముగిసేలా అధికారులు అన్ని చర్యలూ తీసుకుంటున్నారు. ఏలూరు జిల్లాలో మేజర్-92, మైనర్-251, మీడియం-11 మొత్తం 354 వాటర్ యూజర్ అసోసియేషన్ల ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆయా ప్రాదేశిక నియోజకవర్గాల్లో మొత్తం 2,31,311 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 1,53,333 మంది, మహిళా ఓటర్లు 77,978 మంది ఉన్నారు. ఓటర్లయిన రైతులంతా కలిసి వాటర్ యూజర్స్ అసోసియేషన్ (డబ్ల్యుయుఎ) సభ్యులను ఎన్నుకుంటారు. మేజర్, మీడియం వాటర్ యూజర్స్ అసోసియేషన్ కమిటీలో 12 మంది సభ్యులు ఎన్నికవుతారు. మైనర్ వాటర్ యూజర్స్ అసోసియేషన్లో ఆరుగురు సభ్యులు ఎన్నికవుతారు. ప్రతి కమిటీ నుంచి ఎన్నికైన సభ్యులంతా అందులో ఇద్దరిని ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకుంటారు. యూజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్లుగా ఎన్నికైన వారంతా ఏలూరు జిల్లాలోని 14 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు సంబంధించిన ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లను ఎన్నుకుంటారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రెసిడెంట్లంతా కలిసి తమ్మిలేరు, ఎర్రకాలువ రెండు ప్రాజెక్టు కమిటీలకు సంబంధించిన ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. పశ్చిమగోదావరి జిల్లాలో మేజర్ వాటర్ యూజర్స్ అసోసియేషన్ల ప్రాదేశిక నియోజకవర్గాలు 98, మైనర్ 14 ఉన్నాయి. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు 14, ప్రాజెక్టు కమిటీ ఒకటి ఉంది. ఈ జిల్లాలో మొత్తం 3.29 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో లక్షా 20 వేల మంది మహిళా ఓటర్లు, పురుష ఓటర్లు 2.09 లక్షల మంది ఉన్నారు. వీరంతా వాటర్ యూజర్స్ అసోసియేషన్లను ఎన్నుకుంటారు. వారు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. ఓటర్లు చేతులెత్తే ప్రక్రియ ద్వారా ఎన్నిక నిర్వహిస్తారు. ఎక్కడైనా గందరగోళం ఏర్పడి ఎన్నిక జరగకపోతే ఉన్నతాధికారులు తీసుకునే నిర్ణయం ప్రకారం ముందుకు సాగుతారు.

20వ తేదీ దాటిన తర్వాత ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు ★★★

సంఘాల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. అయితే వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ మాత్రమే విడుదల చేసింది. అయితే ప్రాజెక్ట్ కమిటీల ఎన్నికలకు సంబంధించి ఎటువంటి షెడ్యూలూ ఇంకా విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో ఈ నెల 20వ తేదీ దాటిన తర్వాత ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

దాదాపు పదవులు పంపకం పూర్తయినట్టే!

సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే కూటమిలో పదవుల పంపకం పూర్తయ్యిందని చెప్పొచ్చు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి సంఘాలు, సహకార సంఘాల పదవులపై గ్రామాల్లో ఒక ఒప్పందానికి వచ్చిన పరిస్థితి ఉంది. దీంతో అనధికారికంగా నీటిసంఘాల కమిటీలకు సంబంధించి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ పదవులతోపాటు, సభ్యుల ఎంపిక జరిగిపోయింది. ఇప్పుడు అదే నాయకులు ఎన్నికల్లో పోటీ చేసి పదవులు చేపట్టనున్నారు. వైసిపి నుంచి ఈ పోటీలో పాల్గొనేందుకు నాయకులు ముందుకు రాని పరిస్థితి కనిపిస్తోంది. వైసిపి జిల్లా నాయకత్వం సైతం సాగునీటి సంఘాల ఎన్నికలపై దృష్టి సారించని పరిస్థితి ఉంది. దీంతో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ అంతా లాంఛనప్రాయంగానే సాగనుంది.

అమరావతిలో బుధవారం ప్రారంభమైన జిల్లా కలెక్టర్ల సదస్సుకు హాజరైన ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్లు వెట్రిసెల్వి, నాగరాణి

రైతుల కష్టంపై మబ్బులు

ధాన్యాన్ని కాపాడుకునేందుకు నానావస్థలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

విల్లులకు తరలించేందుకు ధాన్యాన్ని సంచుల్లో నింపుతున్న కూలీలు

వాతావరణంలో మార్పులతో ఆకాశం మేఘావృతం కావడంతో ఏ క్షణాన వర్షం కురుస్తుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని అనేక గ్రామాల్లో ఇప్పటికీ ధాన్యపు రాశులు కల్లాల్లో ఉన్నాయి. పలు గ్రామాల్లో కోసిన వరిపైరు చేలల్లో పనలపై ఉంది. మరికొన్ని గ్రామాల్లో వరి పంట కోత దశలో ఉంది. ఈ తరుణంలో వర్షం కురిస్తే రైతులకు తీవ్ర పంట నష్టం జరుగుతుంది. బుధవారం వాతావరణంలో మార్పులతో కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని కాపాడుకునేందుకు పొలాలకు రైతులు ఉరుకులు, పరుగులు పెట్టారు. పొలాల్లో ఉన్న ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మండలంలో పెద్దఎత్తున ధాన్యం అమ్మకాలు సాగాల్సి ఉండటంతో తేమ శాతం తగ్గించి, గిట్టుబాటు ధర పొందేందుకు రైతులు చేస్తున్న ప్రయత్నాలకు వాతావరణ మార్పులు ఆటంకంగా మారాయి. మండలంలోని అన్ని ప్రధాన రహదారుల్లో ఎక్కడ చూసినా నిల్వ ఉంచిన ధాన్యపురాశులు, రోడ్ల వెంబడి ఆరబెట్టిన ధాన్యం కన్పిస్తున్నాయి. ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడంతో రైతులు యంత్రాలతో కోసిన ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు, రోడ్లపైకి చేరవేస్తూ రక్షణ చర్యలు చేపడుతున్నారు. మండలంలో మాసూళ్లు ఇంకా పూర్తి కాలేదు. ఈ పరిస్థితుల్లో వాతావరణంలో మార్పులు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

అగ్నిమాపక శాఖకు రూ.253 కోట్లు మంజూరు

ప్రజాశక్తి - భీమడోలు

వాహనాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాసులు

అగ్నిమాపక శాఖకు 15వ ఆర్థిక సంఘానికి చెందిన నిధులు రూ.253 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర విపత్తు, స్పందన, అగ్నిమాపక సేవల శాఖ అదనపు డైరెక్టర్ జి.శ్రీనివాసులు తెలిపారు. ఆయన భీమడోలు అగ్నిమాపక కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫైరాఫీసర్ నాగరాజుతోపాటు సహాయ అధికారి నాగబాబు ఆహ్వానించారు. అనంతరం శ్రీనివాసులు రికార్డులను పరిశీలించారు. వివిధ విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ కేంద్రానికి కేటాయించిన ప్రత్యేక వాహనం శిథిలావస్థకు చేరినట్లు గుర్తించారు. కేంద్ర పరిసరాల్లో వివిధ పరిశ్రమలు, వాగులు, కాల్వలు, రెండు జాతీయ రహదారులతోపాటు వివిధ రాష్ట్రీయ రహదారులు ఉన్న కారణంగా ఈ కేంద్రానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 17 అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇప్పటికే సేవలందిస్తున్న 35 అగ్నిమాపక కేంద్రాలను ఆధునికీకరించనున్నట్లు తెలిపారు. భీమడోలు అగ్నిమాపక కేంద్రానికి పాతబడిన అగ్నిమాపక వాహనం స్థానంలో నూతన వాహనాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. అధునాతన హైడ్రాలిక్ పరికరాల సౌకర్యంతోపాటు, ప్రమాద స్థలానికి త్వరగా చేరుకోవడం, ఇతర అధునాతన పరికరాలతో కూడిన మిస్ట్ వాహనాన్ని భీమడోలుకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ తరహా వాహనం ఏలూరు జిల్లాస్థాయిలో భీమడోలులోనే అందుబాటులో ఉంటుందన్నారు. వివిధ జిల్లాల్లోని పరిశ్రమల్లో రసాయన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు, వాటిలో చిక్కుకున్న వారిని ఆదుకునేందుకు అధునాతన సిబిఆర్ సౌకర్యం గల పరికరాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు చోటుచేసుకున్నప్పుడు పెద్దఎత్తున జరిగే ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడేందుకు అగ్నిమాపక శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందన్నారు. దీనిలో భాగంగా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

భూవివాద రహిత జిల్లాగా ఏలూరు

తొలిరోజు 34 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు
278 దరఖాస్తుల్లో 26 అక్కడికక్కడే పరిష్కారం
జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి

ఏలూరు: భూవివాద రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను రూపొందించడానికి రెవెన్యూ సదస్సులు ఎంతగానో తోడ్పడతాయని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి చెప్పారు. జిల్లాలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'మీభూమి-మీహక్కు' పేరుతో తొలిరోజు బుధవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుల నిర్వహణపై జెసి వివరాలు తెలిపారు. జిల్లాలో మొత్తం 664 రెవెన్యూ గ్రామాలుండగా తొలిరోజు బుధవారం 34 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఏలూరు డివిజన్‌లో 14 గ్రామాల్లో, జంగారెడ్డిగూడెంలో 14, నూజివీడు డివిజన్‌లో ఆరు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. తొలిరోజు మొత్తం 278 దరఖాస్తులు అందాయని, వాటిలో 26 దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారని తెలిపారు. ఈ సదస్సుల్లో అందిన విజ్ఞప్తులను 45 రోజుల్లోగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి మండలానికి జిల్లాస్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించినట్లు చెప్పారు.

సుదూర ప్రాంతాలకు సిఆర్‌టిలు, ఎస్‌జిటిల బదిలీ తగదు: యుటిఎఫ్

ఏలూరు అర్బన్: జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటులో పని చేస్తున్న 56 మంది సిఆర్‌టిలను, ఎస్‌జిటిలను సుదూర ప్రాంతాలైన కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలోని గురుకులాలకు ఆల్టర్నేటివ్ అరేంజ్‌మెంట్ ఫర్ అడ్జస్టుమెంట్ పేరుతో డిప్యూటేషన్ వేయడం సరికాదని, తక్షణం ఆ డిప్యూటేషన్లు రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.రవికుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డిప్యూటేషన్‌పై వెళ్లే ఉపాధ్యాయుల పిల్లల విద్యాభ్యాసం, తల్లిదండ్రుల సంక్షేమానికి ఇబ్బందవుతుందని పేర్కొన్నారు. జిల్లా కేంద్ర పోస్టులైన వీరిని అంత దూరం డిప్యుటేషన్ వేయడం అన్యాయమని, ఇక్కడి గిరిజన బిడ్డల విద్యభ్యాసానికి తీవ్ర ఆటంకం కలుగుతుందని తెలిపారు. తక్షణమే ఈ డిప్యూటేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఉద్యమాల సారథి.. శ్రమజీవుల పెన్నిధి

ప్రజా ఉద్యమాలకు అండగా సిపిఎం
ఎర్రజెండా అండతో గళం విప్పిన ఉద్యోగ, కార్మిక, కర్షక సంఘాలు
కష్టజీవుల పోరాటాల్లో నిర్బంధాలు, కేసులు ఎదుర్కొన్న సిపిఎం నేతలు

శ్రమ జీవులు ఉన్న ప్రతిచోటా ఎర్రజెండా ఏదోక సందర్భంలో ఎగురుతూనే ఉంటుంది. ఆ పోరుబాటలో ఉద్యమ వారధిగా.. రథసారథిగా, పీడిత ప్రజల పెన్నిధిగా ఉంటోంది. జిల్లాలో కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు వంటి పేద, మధ్యతరగతి ప్రజానీకానికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నిరంతరం అండగా నిలుస్తోంది. ప్రజలకు అన్యాయం జరిగిన ప్రతిసారీ గొంతెత్తి గళం విన్పించడమే కాదు.. అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ నిరంతరం పాలకుల బాధ్యతలను గుర్తు చేస్తోంది. ముఖ్యంగా శ్రమజీవుల హక్కుల రక్షణ, సాధన కోసం నిరంతరం పరితపించే పార్టీల్లో సిపిఎం అగ్రభాగాన ఉంటుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. సిపిఎం జిల్లా 25వ మహాసభ 2021 నవంబర్ 11, 12 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో జరిగింది. ఈ తరుణంలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో సిపిఎం ఏలూరు జిల్లా 26వ మహాసభ బుట్టాయగూడెంలో నిర్వహించుకునేందుకు సమాయత్తమైంది. ఈ నేపథ్యంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ఈ మూడేళ్ల కాలంలో సిపిఎం సాగించిన పోరాటాలు, సాధించిన విజయాలు, నిర్బంధాలు, అక్రమ కేసులను ఒకసారి మననం చేసుకుందాం.

జిల్లాలో సాగిన పోలవరం పోరుకేక మహాపాదయాత్ర (ఫైల్‌ఫొటో)

జిల్లాలో గిరిజనుల హక్కుల కోసం, ప్రధానంగా ఏజెన్సీలో 1/70 భూములు, పీసా చట్టం అమలు, ఎల్‌టిఆర్, పోడు భూముల కోసం సిపిఎం సాగించిన పోరాటాలు ఎనలేనివి. ఏజెన్సీలో భూఉద్యమం అంటే సిపిఎం గుర్తుకొచ్చే పరిస్థితి ఉందంటే అతిశయోక్తి కాదు. తర్వాత కాలంలో పోలవరం నిర్వాసితుల పునరావాసం, పరిహారం, ప్యాకేజీ కోసం నిర్విరామంగా పోరాటాలు సాగిస్తోంది. ఈక్రమంలో ఈ కాలంలోనూ అనేక నిర్బంధాలను ఎదుర్కొంది. అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం మండలాలతోపాటు పునరావాస కాలనీలు ఉన్న జీలుగుమిల్లి మండల కేంద్రం, కెఆర్‌పురం ఐటిడిఎ, జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ కార్యాలయం, ఏలూరు కలెక్టరేట్ వద్ద దఫదఫాలుగా సాగించిన ఆందోళనల ఫలితంగా కొంతమేర పరిహారం, ప్యాకేజీ సొమ్ము విడుదలైంది. ముంపును నిర్ధారించే కాంటూరు లెక్కలు శాస్త్రీయంగా ఉండాలని, మండలం యూనిట్‌గా పరిహారం, ప్యాకేజీ చెల్లించాలని, పునరావాసం పూర్తిస్థాయిలో చూపాకే పోలవరం ప్రాజెక్టు పనులు చేపట్టాలని నిరంతరం వివిధ రూపాల్లో పోరాటాలు సాగిస్తోంది. ఇదే క్రమంలో 1/70 భూములు, ఎల్‌టిఆర్ భూములు, పోడు భూముల కోసం నిరంతరం పోరు సాగిస్తోంది.

పోలవరం పోరుకేక పేరిట సిపిఎం పోలవరం ముంపు మండలాల మీదుగా విజయవాడ వరకూ నిర్వహించిన మహాపాదయాత్ర ప్రభుత్వాన్ని కదిలించింది. మన జిల్లాలో వేలేరుపాడు మండలంలో ప్రవేశించిన ఈ పాదయాత్రకు నిర్వాసితులు, ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. తమ సమస్యలు విన్నవించి వినతి పత్రాలు అందజేశారు. నేతలకు ఘనస్వాగతం పలకడంతోపాటు తమ కుటుంబ సభ్యుల్లా ఆదరించి అక్కున చేర్చుకున్నారు. ఈ యాత్ర కుక్కునూరు, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం, ఏలూరు మీదుగా విజయవాడ వరకూ సాగింది. దీనికి ఉపయాత్రగా పోలవరం నుంచి బుట్టాయగూడెం వరకూ మరో పాదయాత్ర కూడా సాగింది. ఈ యాత్రతో ప్రభుత్వం సైతం కదిలి సిపిఎం, నిర్వాసిత నేతలతో పలు దఫాలు చర్చలు జరిపి కొన్ని నిర్ణయాలు చేసింది. చింతలపూడి ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులు, గ్రీన్‌ఫీల్డ్ హైవే భూనిర్వాసితుల పక్షాన సాగే పోరాటాలకు సిపిఎం అండగా నిలుస్తోంది.

ఎర్రకాల్వ మిగులు భూములు పేదలకు పంచాలని కోరుతూ జంగారెడ్డిగూడెం, టి.నర్సాపురం మండలాల్లో పేదలు వివిధ రూపాల్లో ఆందోళనలు సాగిస్తున్నారు. కొన్నిచోట్ల మిగులు భూములను ఎర్రజెండా అండతో సాగు చేసుకునేందుకు పోరు సాగిస్తున్నారు. ఏలూరులో జ్యూట్ పరిశ్రమల మూతకు వ్యతిరేకంగా పోరు సల్పడంతోపాటు కార్మికులకు రావాల్సిన సొమ్ము కోసం నికరంగా నిలబడి ఉద్యమించింది. నూజివీడు మండలంలోని అక్కిరెడ్డిగూడెంలోని పోరాస్ పరిశ్రమలో 2022 మేలో జరిగిన ప్రమాదంలో 10 మంది మృత్యువాత పడ్డారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు పరిహారం, క్షతగాత్రులకు ఆర్థిక సాయం కోసం పోరాడి విజయం సాధించింది. ఉంగుటూరు, ఏలూరు తదితర ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల్లో వలస కార్మికులు చనిపోగా వారి కుటుంబాలకు అండగా నిలిచింది. పామాయిల్ తోటల్లో పని చేసేందుకు వెళ్లి మృత్యువాత పడుతున్న కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తోంది సిపిఎంనే. గెలలు కోస్తుండగా మృత్యువాత పడిన కార్మికుల కుటుంబాలకు అటు విద్యుత్ శాఖ నుంచి, ఇటు రైతుల నుంచి పరిహారం ఇప్పించి ఆయా కుటుంబాలకు ఎంతోకొంత ఓదార్పునిచ్చేందుకు కృషి చేస్తోంది. ఆక్వా చెరువులపై, పరిశ్రమల్లోనూ పని చేస్తున్న కార్మికులు, ప్రధానంగా మహిళలకు అండగా నిరంతరం నిలుస్తోంది. కొల్లేరులో వివిధ పరిశ్రమలు, నగరాల నుంచి కలుస్తున్న కాలుష్యాన్ని అరికట్టాలని పోరాడుతూనే అక్కడి ప్రజలకు సంప్రదాయ చేపల వేటకు అనుమతివ్వడంతోపాటు కొల్లేరు ప్రజల జీవనోపాధి కోసం నిరంతరం సాగే పోరాటాలకు సిపిఎం అండగా నిలుస్తోంది. దెందులూరు మండలం దోసపాడులో పేదలు, దళితులకు చెందాల్సిన అసైన్డ్ భూముల్లోని చెరువులను విజయవాడకు చెందిన అగ్రవర్ణ పెత్తందారీ కుటుంబం అక్రమంగా స్వాధీనం చేసుకుని అనుభవిస్తుండగా ఆ భూములు వాస్తవ లబ్ధిదారులకు అప్పగించాలని నిరంతరం పోరు సాగిస్తోంది. ఈ క్రమంలో పలుసార్లు నేతలు, పేదలు నిర్బంధానికి గురైనా వెరవకుండా అటు క్షేత్రస్థాయిలో పోరుతోపాటు జెసి కోర్టు ద్వారా కూడా గట్టి కృషి చేసిన ఫలితంగా ఆ భూములు పేదలకే చెందుతాయనే ఉత్తర్వులు సాధించగలిగింది. అక్కడితో ఆగకుండా ఆ ఉత్తర్వుల అమలు కోసం ఇప్పటికీ పోరు సాగిస్తోంది. జంగారెడ్డిగూడెం తదితర ప్రాంతాల్లో దళితులపై దాడులు, హత్యలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడటంతోపాటు కేసులు పెట్టే వరకూ ఉద్యమాలు సాగించింది. దళితులకు ప్రభుత్వ రాయితీ లేదని, బిల్లులు కట్టడం లేదంటూ విద్యుత్ శాఖాధికారులు మీటర్లు తొలగించగా నిర్విరామ పోరుతో మళ్లీ ఆ మీటర్లు యథాతథంగా బిగించేలా విజయం సాధించింది. అంగన్వాడీలు, ఆశాలు, మున్సిపల్ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూల్ శానిటేషన్ వర్కర్స్, ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు, ఇలా వివిధ తరగతుల ఉద్యోగులు, కార్మికుల ఆందోళనలు, పోరాటాలకు సిపిఎం అండదండగా నిలుస్తోంది. మహిళలపై అత్యాచారాలకు సంబంధించి ఎప్పటికప్పుడు బాధితులను పలుకరించి ధైర్యం చెబుతూ పోలీసు అధికారులతో మాట్లాడి తక్షణం నిందితులపై చర్యలు తీసుకునేలా కృషి చేస్తోంది. దీంతోపాటు మహిళల అణచివేత, గృహహింస, అత్యాచారాలకు వ్యతిరేకంగా కళాశాలల్లో సదస్సులు నిర్వహిస్తూ ఇటు మహిళలను చైతన్యపర్చేందుకు కృషి చేస్తోంది. పేద, మధ్యతరగతి ప్రజల తలలో నాలుకలా వెన్నంటి ఉండటంతో శ్రమజీవులు, అట్టడుగు ప్రజానీకం, స్కీమ్ వర్కర్లు, ఉద్యోగులు, మహిళలు, రైతులు పార్టీకి వెన్నెముకలా నిలుస్తున్నారు.

- డెస్క్

ప్రజాశక్తి బుక్‌హౌస్‌ను ప్రారంభిస్తున్న లేళ్ల వెంకటేశ్వరరావు, రావి గోపాలకృష్ణయ్య

అభ్యుదయ సాహిత్య వేదిక

సుందరయ్య గ్రంథాలయం, ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రారంభ సభలో వక్తలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అభ్యుదయ సాహిత్యానికి నిలువెత్తు ప్రతిరూపం సుందరయ్య గ్రంథాలయం, ప్రజాశక్తి బుక్‌హౌస్ అని ప్రభుత్వాసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ రావి గోపాలకృష్ణయ్య అన్నారు. బుధవారం ఏలూరు నగరంలోని పవర్‌పేట రైల్వేస్టేషన్ వద్ద ఉన్న సుందరయ్య గ్రంథాలయం, ప్రజాశక్తి బుక్‌హౌస్‌ను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా రావి గోపాలకృష్ణయ్య గ్రంథాలయం ప్రారంభించగా, గ్రంథాలయాల సంఘం రాష్ట్ర నాయకులు లేళ్ల వెంకటేశ్వరరావు బుక్‌హౌస్‌ను ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయ నిర్వాహకులు కంది విశ్వనాథం అధ్యక్షతన జరిగిన సభలో రావి గోపాలకృష్ణయ్య, లేళ్ల వెంకటేశ్వరరావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, ప్రజాశక్తి జిల్లా మేనేజర్ పి.నారాయణరాజు, డెస్క్ ఇన్‌ఛార్జి విఎస్‌ఎస్‌వి.శివప్రసాద్ మాట్లాడుతూ గ్రంథాలయం, బుక్‌హౌస్ ద్వారా ప్రజలకు అభ్యుదయ సాహిత్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు. బుక్‌హౌస్‌లో పేద విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలతోపాటు సరళమైన భాషలో రచయితలు రచించిన బుక్స్‌ను అతి తక్కువ ధరకే అందుబాటులో ఉంచుతామన్నారు. గ్రంథాలయం, బుక్‌హౌస్ అభివృద్ధికి అంతా సహకరించాలని కోరారు. రానున్న కాలంలో ఈ బుక్‌హౌస్‌ను అభివృద్ధి చేయడం కోసం ఒక కమిటీని ఏర్పాటు చేశామని, దాని ఆధ్వర్యంలో సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఇస్సాక్, సిహెచ్.సుందరయ్య, టిపిఆర్ దొర, పిచ్చుక అదిశేషు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఎం 26వ జిల్లా మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - టి.నరసాపురం

మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

సిపిఎం 26వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మడకం సుధారాణి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని మల్లుప్పగూడెంలో జిల్లా మహాసభ పోస్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుడెల్లి వెంకట్రావు మాట్లాడుతూ ఈ నెల 13, 14, 15 తేదీల్లో బుట్టాయగూడెంలో సిపిఎం ఆధ్వర్యంలో మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు మండలంలో ఉన్న పార్టీ కార్యకర్తలు, నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దుర్గమ్మ, మల్లుప్పగూడెం భూ పోరాటం నాయకులు పాల్గొన్నారు.

చింతలపూడిలో వి మార్ట్ సూపర్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి - చింతలపూడి

మార్కెట్‌ను ప్రారంభిస్తున్న ముత్తారెడ్డి

చింతలపూడి పట్టణంలో విమార్ట్ సూపర్ మార్కెట్, నూతన రంజన్, బిర్యానీ హౌస్‌ను ఎఎంసి మాజీ ఛైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి సిఐ రవీంద్రనాయక్, జనసేన మండలాధ్యక్షులు చీదరాల మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపిక

ప్రజాశక్తి - భీమడోలు

పూళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానమంత్రి శ్రీ పాఠశాలగా ఎంపికైన నేపథ్యంలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి పాఠశాల స్థాయిలో ఎన్‌సిసి ప్రథమ సంవత్సరం నిర్వహణకు అనుమతి లభించిందని ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరరావు తెలిపారు. దీనిలో భాగంగా బుధవారం ఆర్మీ వింగ్‌లో ప్రవేశానికి అర్హత పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. క్యాడెట్ల ఎంపికను ఎన్‌సిసి విభాగం కమాండెంట్ అధికారి కర్నల్ అమిత్ పాండే, ఎన్‌సిసి ఆఫీసర్ నాయక్ సుబేదార్ వినోద్ కుమార్, హవల్దార్ దర్శన్ నాగ్ వంశీ చేపట్టారన్నారు. ఈ సందర్భంగా 14 మంది బాలురు, 19 మంది బాలికలు క్యాడెట్లుగా అర్హత సాధించారన్నారు.

13న రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభ సావనీర్ ఆవిష్కరణ సభ ఈ నెల 13వ తేదీన కొత్త బస్టాండ్ వద్ద ఉన్న సిఐటియు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభ జూన్ 15, 16, 17 తేదీల్లో నగరంలో దిగ్విజయంగా పూర్తి చేసుకున్నాయని, ఈ మహాసభల్లో అనేకమంది వక్తలు మాట్లాడిన విలువైన ఉపన్యాసాలను, నేడు వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం, వాటి మూలాలను వివరిస్తూ సావనీరు ప్రచురించినట్లు తెలిపారు. కొల్లేరు ప్రజల వేదిక కన్వీనర్ చింతపల్లి వెంకటనారాయణ సావనీరును ఆవిష్కరిస్తారని, ముఖ్య వక్తగా రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఝాన్సీ, వక్తలుగా ఆలపాటి నాగేశ్వరరావు, మానవత, పిపి శాస్త్రి, అడ్వకేట్ ఎం.వసంతరావు, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర నాయకులు, రైతు కూలీ సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎంఎస్.నాగరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, గుబ్బల నాగేశ్వరరావు, మాజీ తహశీల్దార్ ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభలో రైతులు కూలీలు, ప్రజాతంత్ర వాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కడప స్టీల్ ప్లాంట్ త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ గోళ్ల పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. నూజివీడులో ఆయన బుధవారం మాట్లాడుతూ మాజీ సిఎం జగన్, ప్రస్తుత సిఎం చంద్రబాబులు పోటాపోటీగా కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేసినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తున్న సిఎం చంద్రబాబు కేంద్రం మెడలు వంచి కడపలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

నేడు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలు మండల పరిషత్ సమావేశ మందిరం వేదికగా గ్రామపంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామస్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎల్ఎస్‌డిజి) శిక్షణా కార్యక్రమం రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ పద్మావతిదేవి తెలిపారు. కార్యక్రమాలకు మండల స్థాయి అధికారులు హాజరవుతారన్నారు. ఈ నెల 12 ,13వ తేదీల్లో నిర్వహించే శిక్షణా తరగతులకు కోర్సు డైరెక్టర్, రిసోర్స్‌పర్సన్‌గా తాను వ్యవహరించనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. ఆగడాలలంక, చెట్టున్నపాడు, కోరుకొల్లు, లక్ష్మీపురం, గుండుగొలను ఒకటి, రెండు, మూడు సచివాలయాల కార్యదర్శులు, సూరప్పగూడెం, అంబరుపేట, కురెళ్లగూడెం గ్రామాలకు చెందిన బాధ్యులు హాజరు కావాల్సి ఉందన్నారు. రెండో విడతగా ఇదే వేదికపై ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించే శిక్షణా తరగతులకు కోర్సు డైరెక్టర్‌గా పంచాయతీ విస్తరణ అధికారి ఎ.సుందరి వ్యవహరిస్తారన్నారు. పూళ్ల, భీమడోలు గ్రామపంచాయతీలకు చెందిన ఒకటి, రెండు, మూడు గ్రామ సచివాలయాల బాధ్యులు, దుద్దేపూడి, కోడూరుపాడు, పొలసానిపల్లి గ్రామాలకు చెందిన బాధ్యులు హాజరవుతారని తెలిపారు.

జీలుగుమిల్లి :మండల పరిషత్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై మండల స్థాయిలో సర్పంచులు, ఆరోగ్య, రెవెన్యూ, వ్యవసాయ, పశు శాఖ పంచాయతీ, విద్యుత్, సచివాలయ సిబ్బందికి రెండు రోజుల పాటు శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కె.వెంకటలక్ష్మి తెలిపారు. ఈ శిక్షణా తరగతులను స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

సుబ్రహ్మణ్యేశ్వర సన్నిధిలో విశ్వేశ్వరరావు దంపతులు

విశ్వేశ్వరరావుకు ఫొటో అందిస్తున్న సభ్యులు

ముదినేపల్లి:జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మండలంలోని సింగరాయపాలెం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి కళ్యాణ మహోత్సవాలు బుధవారంతో ఆరో రోజుకు చేరాయి. మండలంలోని శ్రీహరిపురం గ్రామ సర్పంచి, ఆలయ మాజీ ఛైర్మన్ పరసా విశ్వేశ్వరరావు దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా షష్ఠి ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో పరసా విశ్వేశ్వరరావు దంపతులకు స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించడంతో పాటు స్వామివారి ఫొటో అందించారు. యాత్రికుల రద్దీతో సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్ కిటకిటలాడింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్ఐ వీరభద్రరావు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ ఆర్.గంగాశ్రీదేవి, ఉత్సవ కమిటీ సభ్యులు బొంగు రవికుమార్, పరసా రమేష్ పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

నాటుసారా స్థావరంపై దాడి

ప్రజాశకి - చింతలపూడి

నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ పి.అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... చింతలపూడి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాగిరెడ్డిగూడెంలో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించగా అదే గ్రామానికి చెందిన మహిళను అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుంచి 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని సుమారు 200 లీటర్ల బెల్లపు ఊటను పూర్తిగా ధ్వంసం చేసి ఆ మహిళపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ నాటుసారాను పలు గ్రామాల్లో విక్రయాలు జరిపేందుకు సహకరిస్తున్న దేశావతు నాగేశ్వరరావు అనే వ్యక్తిపై పరారీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు ఆర్‌విఎల్.నరసింహరావు, అబ్దుల్ ఖలీల్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి ఏలూరు సిటీ

గత వైసిపి ప్రభుత్వ అరాచక పాలనతో గ్రామస్థాయిల్లో నెలకొన్న భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి మీ భూమి - మీ హక్కు రెవెన్యూ సదస్సు ఎంతగానో దోహదమని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి చెప్పారు. ఏలూరు సమీపంలోని శనివారపుపేట గ్రామ సచివాలయం వద్ద బుధవారం మీ భూమి - మీ హక్కు పేరుతో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్ఎ బడేటి చంటి ఆ ప్రాంతానికి సంబంధించి భూపరమైన సమస్యలున్న వారి నుంచి వినతులు స్వీకరించారు. సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు కూడా జారీ చేశారు.

దెందులూరు :గ్రామాల్లో రైతులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న భూ సమస్యలను రెవెన్యూ గ్రామ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, అడంగల్ సమస్యలు, సర్వే, రీ సర్వే, భూతగాదాలు, భూ ఆక్రమణలు, పుంత దారులు, డొంక దారులు, గ్రామ కంఠాలు, బండి పుంతలు ఆక్రమణల వంటి సమస్యల పరిష్కారానికి సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెదవేగి మండలంలోని కె.కన్నాపురం, చక్రాయగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. ఈ సదస్సులకు ఎంఎల్ఎ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కొయ్యలగూడెం :మండలంలోని కన్నాపురం సచివాలయంలో బుధవారం మీ భూమి - మీ హక్కు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు, ఆర్‌డిఒ రమణ పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు.

జీలుగుమిల్లి :మండలంలోని రైతులు ఆయా గ్రామాల్లో జరిగే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి జంగారెడ్డిగూడెం డిఎల్‌పిఒ మహ్మద్ రజాఉల్ల తెలిపారు. మండలంలోని పూచికపాడు రామాలయం వద్ద బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలకు సంబంధించి ఎనిమిది అర్జీలు వచ్చినట్లు ఇన్‌ఛార్జి డిప్యూటీ తహశీల్దార్ జి.ఉదయ్‌భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ తిరుపతమ్మ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

టి.నరసాపురం : భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి, డిసిఒ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని మర్రిగూడెంలో బుధవారం తహశీల్దార్ టిఎస్.సాయిబాబా ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పలు సమస్యలపై వచ్చిన 41 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

ముసునూరు : గ్రామ రెవెన్యూ సదస్సుల్లో రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం గ్రామ సదస్సులు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ కె.రాజకుమార్ తెలిపారు. మండలంలోని లోపూడి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులో మొత్తం 70 అప్లికేషన్లు రాగా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తహశీల్దార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన, గ్రామ నాయకులు బి.నరసింహరావు, లక్కపాము కాంతారావు, మల్లేశ్వరరావు, వెంకటేశ్వరరావు వేంపాటి శ్రీనివాసరావు, ఇఒపిఆర్‌డి బసవరాజు సత్యనారాయణ, రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శారద స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

అంతర్రాష్ట్ర జానపద, వెస్ట్రన్ నాట్య పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అసమాన ప్రతిభతో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినట్లు నూజివీడు శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెడ్ మాస్టర్ ఇజ్రయేల్ తెలిపారు. తెలంగాణలోని సత్తుపల్లి స్టెప్ అప్ డాన్స్ అకాడమీ 14వ వార్షికోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో మంగళవారం నిర్వహించిన డ్యాన్స్ పోటీల్లో తమ విద్యార్థులు విశేషంగా ఆకట్టుకుని విజేతలుగా నిలిచినట్లు చెప్పారు. జానపద నాట్యంలో ప్రథమ స్థానం, వెస్ట్రన్ డ్యాన్స్ పోటీలో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను, తర్ఫీదునిచ్చిన డ్యాన్స్ మాస్టర్ రాజును శారదా విద్యాసంస్థల ఛైర్మన్ కుప్పాల శంకరరావు, ప్రిన్సిపల్ రాధిక, ఇన్‌ఛార్జి సతీష్‌బాబు అభినందించి, జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏలూరు వసతిగృహంలో ఘటనపై దర్యాప్తు వేగవంతం

ఏలూరు స్పోర్ట్స్:నవజాత శిశువును ప్రసవం అనంతరం భవనంపై నుంచి కిందకు పడవేసిన ఘటనలో రెండో పట్టణ పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. బుధవారం ఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి సీన్‌ను రీ కన్స్ట్రక్షన్ చేశారు. ఈ కేసు దర్యాప్తు పూర్తిగా ఏలూరు డిఎస్‌పి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. రెండో పట్టణ సిఐ వెంకటరమణ, ఎస్ఐ నాగ కళ్యాణిలు కేసు పూర్వపరాలను క్షేత్రస్థాయి నుంచి పర్యవేక్షిస్తున్నారు. నిందితుడు అదే డైసీస్లో ట్రైనింగ్ పాస్టర్‌గా జానంపేట ప్రాంతంలో పనిచేస్తున్నట్లు ప్రాథమిక సమాచారం. త్వరలోనే నిందితుడిని అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు :నార్త్ - ఏలూరు సెక్షన్ పరిధిలోని 33/11 కెవి అశోక్‌నగర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11 కెవి గవర్నమెంట్ హాస్పిటల్ ఫీడర్‌కు చెట్ల కొమ్మలు తొలగించడం, లైన్లకు మరమ్మతులు చేయనున్న నేపథ్యంలో 12వ తేదీ గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ ఏలూరు కెఎం.అంబేద్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం ఏడు గంటల నుంచి 11 గంటల వరకు అశోక్‌నగర్ స్టేషన్ పరిధిలోని అశోక్ నగర్, అమీనాపేట, కలెక్టర్ ఆఫీసు ఏరియా, కోర్ట్ సెంటర్, ఫైర్ స్టేషన్, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంఎల్ఎ బడేటి చంటి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

క్లీన్ ఆంధ్రప్రదేశ్ వాహన డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి హామీ ఇచ్చారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ క్లాప్ వాహన డ్రైవర్లు ఎంఎల్ఎ బడేటి చంటిని కలవగా వారి సమస్యలను సావధానంగా విన్న ఆయన పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యలపై వినతులందించేందుకు ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయానికి వచ్చారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన సమస్యల పరిష్కారానికి అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు పట్టణ తూర్పు కాపు విద్య, విజ్ఞాన అభివృద్ధి సంఘం నూతన కమిటీ సభ్యులు ఎంఎల్ఎ చంటిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనను దుశ్శాలువాతో సన్మానించారు.

బెస్ట్ ఫాదర్ అవార్డు గ్రహీత డాక్టర్ మనోజ్‌కు సత్కారం

ప్రజాశక్తి - ముదినేపల్లి



మనోజ్‌ను సత్కరిస్తున్న సంఘపెద్దలు

డాక్టర్ మనోజ్ నేషనల్ కామధేను బెస్ట్ ఫాదర్ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందని శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హరి కుమార్ అన్నారు. బుధ వారం సంఘపెద్దలు పలువురు ముదినేపల్లిలో డాక్టర్ మనోజ్‌కు చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ మంచి మనసున్న డాక్టర్ అంబుల మనోజ్ నేషనల్ కామధేను బెస్ట్ ఫాదర్ అవార్డును తెలంగాణ హైకోర్టు జస్టిస్ సురేపల్లి నంద చేతులమీదుగా అందుకోవడం గర్వకారణమన్నారు. డాక్టర మనోజ్ ఎంతోమంది పేదప్రజలకు వైద్యం చేస్తున్నారని తెలి పారు. ఈ కార్యక్రమంలో గుడివాడ శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం నాయకులు కె.మోహన్‌రావు, జె.మునీంద్ర, కె.హరిబాబు పాల్గొన్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - భీమడోలు

రైతులు సాగు ప్రారంభించిన నుంచి వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్‌కు చేరి సొమ్ములు వారి ఖాతాలకు జమ అయ్యేంతవరకు ఇ పంట నమోదు కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి షేక్ హబీబ్ భాష తెలిపారు. అంబరుపేటలో వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ అంశాలపై రైతులతో చర్చించారు.

నూజివీడు టౌన్ :మండల పరిధిలోని కొత్త రావిచర్ల, పాత రావిచర్ల గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఎ.చాముండేశ్వరి మాట్లాడుతూ మొక్కజొన్న విత్తనోత్పత్తి ద్వారా పండించే రైతులు తప్పనిసరిగా సంబంధిత కంపెనీలతో ఒప్పంద పత్రంలో పంట దిగుబడి, అమ్మకాల షరతులను అగ్రిమెంట్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సతీష్, విజయ, గ్రామ సర్పంచి కాపా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టి.నరసాపురం :రైతులు ప్రభుత్వం అందించే పథకాలు వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి బి సుమలత తెలిపారు. మండలంలోని వెలగపాడు, అల్లంచర్ల రాజుపాలెం పంచాయతీల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ భీమ యోజన పథకంలో భాగంగా మొక్క జొన్న సాగు రైతులు ఒక ఎకరానికి రూ.483 ఇన్సూరెన్స్ ప్రీమియంను ఈ నెల 15వ తేదీ లోపు చెల్లించాలని తెలిపారు.

పోలవరం : మొక్కజొన్న పంటలో కలుపు యాజమాన్య పద్ధతులపై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం చేగొండపల్లి గ్రామంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి కె.రాంబాబు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు.

ఉంగుటూరు :మండలంలోని యర్రమిల్లిపాడు, నలమాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ట్రక్ షీట్ జనరేట్ చేసిన వెంటనే ఎఫ్‌టిఒ కూడా జనరేట్ చేసిన 24 గంటల లోపు నగదు జమ అవుతుందని తెలిపారు.ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన లబ్ధి పొందాలంటే అన్నదాతలు ప్రీమియం చెల్లించి వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. వరికి ఈ నెలాఖరు వరకు అవకాశం ఉండగా మిగిలిన అపరాలు, మొక్కజొన్న పంటలకు ఈ నెల 15 తేదీతో గడువు ముగుస్తుందని వివరించారు.

ప్రభుత్వాసుపత్రి పరిశీలన

నూజివీడు టౌన్ :పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అడిషనల్ డైరెక్టర్ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ అనిల్‌కుమార్ బుధవారం పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆసుపత్రి పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై వివరించారు. గర్భిణుల విషయంలో అత్యవసర పరిస్థితులను ముందుగా గుర్తించాలన్నారు. ఎప్పటికప్పుడు శస్త్రచికిత్స చేసే వైద్యులకు సమాచారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఎంహెచ్ఒ డాక్టర్ నాగేశ్వరరావు, డిసిహెచ్ఎస్ పాల్ సతీష్, నూజివీడు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర సింగ్, డాక్టర్ అనిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ - ఏలూరు

ఓపెన్ ఆక్షన్ కమ్ సీల్డ్ బిడ్స్

Roc.No.5888/2009/E1 తేది.10-12-2024

కమీషనరు, నగరపాలక సంస్థ, ఏలూరు వారిచే దిగువ తెలుపబడిన సామగ్రిని విక్రయించుటకు గాను ఓపెన్ ఆక్షన్ కం సీల్డ్ బిడ్స్‌ను నగరపాలక సంస్థ కార్యాలయము ఇంజనీరింగు సెక్షన్ నందు క్రింద తెలుపబడిన సమయములో జరుపబడును.

వ.నెం.	పని వివరము	షెడ్యూలు ఖరీదు (రూ ll లలో) అన్ని ట్యాక్స్‌లు కలిపి
1	Action for Old Vehicle Scrap Materials at Vehicle Depo in MCE	Rs.2,000/-

ఆశక్తి కలిగిన అభ్యర్థులు వారి యొక్క పాన్‌కార్డు నకలను (రెండు ప్రక్కల) జత పరిచి షెడ్యూలును నగరపాలక సంస్థ నుండి **ది.12-12-2024 నుండి ది.19-12-2024 సమయము 5.00 P.M వరకు** పొందవచ్చును. ఇందు నిమిత్తం నిర్ణయించిన బిడ్ సెక్యూరిటీ విలువ **రూ.58,500/-** టెండరు నందు పాల్గొనదలచిన వారు మరియు ఆక్షను నందు పాల్గొనదలచిన వారు కూడా షెడ్యూలును విడివిడిగా తప్పనిసరిగా కొనుగోలు చేయవలెను.
సీల్డ్ బిడ్స్ స్వీకరించుటకు ఆఖరు తేది.20-12-2024 సమయము 1.00 P.M వరకు
ఓపెన్ ఆక్షను జరుపబడు తేది.20-12-2024 సమయము 4.00 P.M (మధ్యాహ్నం)
ఓపెన్ ఆక్షను అయిన తరువాత ది.20-12-2024న టెండరుదారుల సమక్షములో తెరువబడును.

సం/- కమీషనరు, నగరపాలక సంస్థ, ఏలూరు.

13న మామిడి రైతులు, వ్యాపారులకు సమావేశం

ప్రజాశక్తి - చాట్రాయి

నూజివీడు మార్కెట్ యార్డులో మామిడి రైతులకు, వ్యాపారులకు, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్, డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉద్యాన శాఖాధికారి ఆర్.హేమ తెలిపారు. నూజివీడు మార్కెట్ యార్డ్‌లో మామిడి మార్కెట్ ఏర్పాటు గురించి సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో మామిడి రైతులు, వ్యాపారులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం

కాళ్ళకూరు గ్రామం, కాళ్ళ మండలం, ప.గో.జిల్లా. 08816-245341, సెల్ : 8985244445

షార్ట్ కొటేషన్ ప్రకటన

ఆర్.సి.సంఖ్య : 45 /2024 తేదీ: 11-12-2024

శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, కాళ్ళకూరు వార్కి ఈ క్రింది తెల్పిన ఐటమ్స్‌నకు కొటేషన్ ద్వారా కోరబడుచున్నవి.

వ. నెం.	వివరములు	టెండరు స్వభావం	కాలపరిమితి	కొటేషన్ దాఖలు చేయుటకు ఆఖరు తేదీ సమయం	కొటేషన్ తెరచు తేదీ/సమయం
1.	ముక్కోటి ఏకాదశి సందర్భముగా Q లైన్స్ వేయుటకు అవసరమైన సర్వే బాదులు, గేడలు సప్లయి చేయుట	కొటేషన్	ది.08-01-2025 నుండి 3 రోజులు	18-12-2024 ఉదయం 10.00 గ.ల వరకు	18-12-2024 ఉదయం 10.30 గ.లకు
2	ముక్కోటి ఏకాదశి సందర్భముగా దేవాలయము ఆవరణలో పార్కింగ్ స్థలము నందు పెండాల్స్ వెయిట	కొటేషన్	ది.08-01-2025 నుండి 3 రోజులు	18-12-2024 ఉదయం 10.00 గ.ల వరకు	18-12-2024 ఉదయం 10.30 గ.లకు
3.	ముక్కోటి ఏకాదశి సందర్భముగా దేవాలయము ఆవరణలో ఉత్తరద్వారము నందు విద్యుత్ అలంకరణ చేయుట	కొటేషన్	ది.08-01-2025 నుండి 3 రోజులు	18-12-2024 ఉదయం 10.00 గ.ల వరకు	18-12-2024 ఉదయం 10.30 గ.లకు
4	ముక్కోటి ఏకాదశి సందర్భముగా Q లైన్స్ వేయుటకు, తీయుటకు వగైరా పనులు చేయుటకు	కొటేషన్	ది.08-01-2025 నుండి 3 రోజులు	18-12-2024 ఉదయం 10.00 గ.ల వరకు	18-12-2024 ఉదయం 10.30 గ.లకు
5	ది.11-01-2025 కూడార్రై పూజ సందర్భంగా అవసరమైన కూడార్రై ప్రసాదము పాత్రలు (స్టీల్ పాత్రలు) సప్లయి చేయుట	కొటేషన్	ది.08-01-2025 నుండి 3 రోజులు	18-12-2024 ఉదయం 10.00 గ.ల వరకు	18-12-2024 ఉదయం 10.30 గ.లకు

ఇతర వివరములకు దేవాలయ కార్యాలయం పని వేళల యందు సంప్రదించగలరు.

ది.11-12-2024. కాళ్ళకూరు, కార్యనిర్వహణాధికారి

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కొవ్వూరు వారి కోర్టులో

O.S.No. 516/2014

Between:
S. సూర్య వెంకట రమ సత్యనారాయణ ...వాది
మరియు
శెట్టి మీనాక్షి & 2 ఇతరులు ...ప్రతివాది

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన శ్రీ శెట్టి అరుణ్ సాయి కి రిజిస్టర్ పోస్ట్ మరియు కోర్టు వారి ద్వారా సమన్లు అమలు కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా ది. **16-12-2024** వ తేదీన వాయిదా అయి ఉన్నది. ఆరోజు ఉదయం **10.30** గంటలకు, శ్రీ శెట్టి అరుణ్ సాయి S/o. శ్రీనివాసు (లేటు), వయస్సు 22 సంవత్సరాలు,హిందూ, పురుషుడు, R/o.D.No.13-5-/1. గుంటూరు వారి వీధి వెంకట్రామ థియేటర్ దగ్గర, పంతురు, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా, అనువారి స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని శ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) కొవ్వూరు వారి కోర్టు నందు హాజరు కావవలసి ఉన్నదని, అలా కాని పక్షమున మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పి.సూర్యనారాయణ
న్యాయవాది,నిడదవోలు
సెల్.9849682517

ప్రకటన

మహారాజశ్రీ IIవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ 1st క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, భీమవరం

I.A.No.202/2024 in O.S.No.322/2021

Between:
వాది : మేడపాటి రోజా
ప్రతివాదులు : కొల్లి సుందరం,
కొల్లి ప్రఖ్యాత్
1వ రెస్పాండెంటు : కొల్లి సుందరం, S/o.చిరంజీవి, Panchasila Enclave, Road No.10, Flat No.271, Kutbullapur, జీడిమెట్ల, తెలంగాణ స్టేట్.
2వ రెస్పాండెంటు : కొల్లి ప్రఖ్యాత్, S/o.సుందరం, Panchasila Enclave, Road No.10, Flat No.271, Kutbullapur, జీడిమెట్ల, తెలంగాణ స్టేట్.

పై నెంబరు I.A.No.202/2024 in O.S.No.322/2021లో శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము 1,2 రెస్పాండెంట్లు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపినను అందుకొనలేదు. సదరు I.A.No.202/2024 in O.S.No.322/2021 లో ది. **8-1-2025** తేది వాయిదా అయివున్నది. సదరు తేది ఉదయం 10.30 గంటలకు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై తమ సంజాయిషీ తెలుపుకోగలరు. లేనియెడల మీపై పరోక్షముగా తీర్మానించబడునని తెలియచేయడమైనది.

ఎస్.కె.రోషన్,అడ్వకేట్
భీమవరం భీమవరం, ప.గో.జిల్లా.
తేది.11-12-2024 సెల్: 9441750986

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

O.S.No.478/2023

Between:
నత్తా గంగావర్ధనరావు ...వాది
And
పితాని వెంకట ప్రసాద్ వగైరా ...ప్రతివాద్లు
1వ ప్రతివాది : పితాని వెంకట ప్రసాద్, S/o.భీమేశ్వరరావు, R/o.గుంపర్రు, యలమంచిలి మండలం, ప్రస్తుతం, డోరునెం.3-5-7/28/7, తణుకు, ప.గో.జిల్లా.
2వ ప్రతివాది : పితాని దివ్యశ్రీ, W/o.వెంకట ప్రసాద్, R/o.గుంపర్రు, యలమంచిలి మండలం, ప్రస్తుతం, డోరునెం.3-5-7/28/7, తణుకు, ప.గో.జిల్లా.

వాది చేయించిన ప్రకటన

పై నెంబరు దావాలో 1,2 ప్రతివాదులైన మీరు దావా సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు దావాలోని I.A.2/2024, Dt.18-11-2024 శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ పత్రికా ప్రకటన ద్వారా మీపై దావా సమన్లు అమలు జరుపుటకు గాను ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి **30 రోజులలోపుగా** మీరు శ్రీకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, అడ్వకేటు గారు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనిఎడల సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

ఎ.బాలరాజు
తణుకు అడ్వకేటు, తణుకు
తేది.12-12-2024 సెల్: 9493955405

ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం మండలం, రుస్తుంబాదా గ్రామానికి చెందిన యర్రంశెట్టి పద్మావతి, W/o.సత్యనారాయణ (లేటు) అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా రుస్తుంబాద గ్రామపంచాయితీ R.S.No.420/35 య.0.25 సెంట్లు మరియు R.S.No.420/36 య.0.25 సెంట్లు ఈ రెండు నెంబర్లు గల ఆస్తి నా స్వార్జితపు ఆస్తి అయివున్నది. దీనిపై నాకు తప్ప ఎవ్వరికి ఏవిధమైన హక్కులులేవు. కావున నాకు చెందిన ఈ దిగువ షెడ్యూలు దాఖలు భూమిలో ఎవరు ఏవిధమైన కార్యక్రమాలు చేసిన అవి చెల్లబడవు. అనే ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు : తూర్పు : యడ్లపల్లి పెంటయ్య గారి భూమి. **దక్షిణం :** నా తాలూకు భూమి. **పడమర :** బెల్లపుకొండ ఆరుద్ర, పులి రామచంద్రయ్య గార్ల భూమి. **ఉత్తరం :** పులి రత్తయ్య గారి భూమి.

యర్రంశెటి పద్మావతి

IN THE COURT OF THE PRIL. CIVIL JUDGE (JUNIOR DIVISION) TANUKU

I.A.4/2024 in O.S.No.149/2020

Between:
Mypala Joga Rao ...Plaintiff/Petitioner
And
Manepalli Sambasiva Rao & another ...Defendants/Respondents

పిటిషనరు/వాది తరపున వేయించిన ప్రకటన

యిందుమూలంగా 1వ రెస్పాండెంటుకు తెలియజేయునది ఏమనగా, పై నెంబరులో కోర్టు ద్వారా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు సమన్లు పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసినారు. కావున ఈ పేపరు ప్రచురణ తేది నుండి **30 రోజులలోపు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరు అయ్యి అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షములో పిటిషను విచారించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
గుడిమెట్ల వీర్రెడ్డి
తణుకు వాది తరపు అడ్వకేటు
తేది.10-12-2024 సెల్: 9440607793

ప్రకటన

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తణుకు

O.S.No.173/2023

వాది: యర్రంశెట్టి శ్రీనివాసరావు,
GPA Holder, అల్లం విజయభాస్కరరావు
మరియు
ప్రతివాదులు : 1.దిరిసాల బాపిరాజు
2.దిరిసాల స్వామి గంగాధర్, S/o.బాపిరాజు, ప్రైవేట్ ఎంప్లాయి, డోర్‌నెం.2-56/2, యర్రంశెట్టి వారిపాలెం, H/o.రామన్నపాలెం, పెనుగొండ మండలం, పిన్:534324.
3.దిరిసాల నాగశివరాజు
4.దిరిసాల జగదీష్, S/o.బాపిరాజు, డోర్‌నెం.2-56/2, యర్రంశెట్టి వారిపాలెం, H/o.రామన్నపాలెం, పెనుగొండ మండలం, పిన్ : 534324.

వాది నుండి ది.20.06.2012 తో 1 to 4 ప్రతివాదులు మరియు 1వ ప్రతివాది భార్య ఏకస్తులై ది.20.06.2012 తేదీతో Rs.2,00,000/- నగదులు 145 చ॥గ॥ల స్థలం అందులోనే RCC Building రిజిష్టర్ తనఖా ద్వారా అప్పుతీస్కుని సొమ్ము చెల్లించనందున వాది GPA Holder అల్లం విజయ భాస్కర్ ద్వారా దావా చెయ్యగా 2వ ప్రతివాది 4వ ప్రతివాది కోర్టు వారి సమన్లు తీసు కొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు పబ్లికేషన్ ఆర్డరు చేసినందున ది.వి.17.12.2024 తేది ఉదయం గం.10.00 లకు 2వ ప్రతివాది, 4వ ప్రతివాది కోర్టు వారి ఎదుట హాజరయి వారి యొక్క అభ్యంతరము తెలియజేయవలసి ఉన్నది. 2,4 ప్రతివాదులు హాజరు కానిచో వారి పరోక్షమున కోర్టు వారు తీస్కునే చర్యలకు మీరు బాధ్యులుకాగలరు.

తణుకు **బండారు సుబ్బారావు**
తేది.12.12.2024 అడ్వకేటు, తణుకు
సెల్: 9381784461

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A.No.1069/2023
O.S.No.478/2023

Between:
నత్తా గంగావర్ధనరావు ...పిటీషనర్/వాది
And
పితాని వెంకట ప్రసాద్ వగైరా ...రెస్పాండెంట్స్/ప్రతివాద్లు
1వ రెస్పాండెంట్/ప్రతివాది : పితాని వెంకట ప్రసాద్, S/o.భీమేశ్వరరావు, R/o.గుంపర్రు, యలమంచిలి మండలం, ప్రస్తుతం డోరునెం.3-5-7/28/7, తణుకు, ప.గో.జిల్లా.
2వ రెస్పాండెంట్/ప్రతివాది : పితాని దివ్యశ్రీ, W/o.వెంకట ప్రసాద్, R/o.గుంపర్రు, యలమంచిలి మండలం, ప్రస్తుతం డోరునెం.3-5-7/28/7, తణుకు, ప.గో.జిల్లా.

పిటిషనరు/వాది చేయించిన ప్రకటన

పై నెంబరు పిటీషన్‌లో 1,2 రెస్పాండెంట్లు అయి వున్నారు. సదరు పిటిషన్‌లో పిటిషనర్ మీ తాలూకు పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని తోడజప్తు చేయమని దాఖలు చేసినందున శ్రీకోర్టు వారు తోడజప్తు చేసియున్నారు. మీరు సదరు పిటీషన్‌లో నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు దావాలోని పిటిషన్ I.A.2/2024, Dt.18-11-2024 శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ పత్రికా ప్రకటన ద్వారా మీపై నోటీస్లు సమన్లు అమలు జరుపుటకు గాను ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి **30 రోజులలోపుగా** శ్రీకోర్టు వారి ఎదుట మీరు గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల సదరు పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

షెడ్యూలు

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు సబు రిజిష్ట్రార్‌లో చేరిన పాలకొల్లు మండలం, కాపవరం గ్రామ పంచాయితీ ఏరియాలోని జిరాయితీ పల్లం R.S.No.203/5లో పూ.రా.య.0-70 సెంట్లలో తూర్పు వైపు యం.0.35 ట్లు భూమికి హద్దులు **తూర్పు :** చెల్లబోయిన గంగాధర్, కాసా రుక్మిణి గార్ల భూమి. **పడమర :** చెల్లబోయిన వెంకటేశ్వరరావు గారి భూమి. **దక్షిణం :** పంటబోదీ, **ఉత్తరం :** చెల్లబోయిన పార్వతి గారి భూమి.

యీ హద్దుల మధ్య య.0.35 సెంట్లును భూమి ఇందలి సర్వే సహా..

ఎ.బాలరాజు
తణుకు అడ్వకేటు, తణుకు
తేది.12-12-2024 సెల్: 9493955405